4 దీపావళి కథలపోటీలో రు.650/- బహుమతి పొందిన కథ


# గురుస్సాక్షాత్......

దుఃఖేష్వను ద్విగ్నమనా:
సుఖేషు విగత స్పృహ:
వీతరాగ భయక్రోధ:
స్థిత ధీర్ముని రుచ్యతే



చీకట్లు పూర్తిగా విడిపోని ఉషా సమయాన... పల్లె పల్లెంతా ఇంకా నిద్రలోనే జోగుతున్న వేళ... సూర్యుడి కిరణాలు ఇంకా ఆకాశంలోని నక్షత్రాల వెలుగుని కరిగించేయని వేళ... రఘురామయ్యగారి గొంతు-లోంచి గంభీరంగా వెలువడ్డ శ్లోకం శివుడు పూరించిన శంఖంలా వినిపించింది.

ఆ శబ్దానికి గూళ్లలో ముడుచుకు పడుకున్న-పక్షులు రెక్కలు తపతపలాడించాయి. అరవిచ్చిన మల్లె మొగ్గలు పూర్తిగా విచ్చి పరిమళాల నియ్య-డానికి ఆయత్తమవసాగాయి.



పాతబడిన పెంకుటింటి శిథిలమైన అరుగు మీద పద్మాసనం వేసుక్కూర్చొని ఎదురుగా ఉన్న వ్యాసపీఠం మీది భగవద్గీతలోకి గుడ్డి దీపపు వెలుగులో తీక్షణంగా చూస్తూ చదువుతున్నారు రఘురామయ్యగారు

అరుగుకి కిందుగా గోమయంతో అలికిన వాకిట్లో, ఆకాశంలో నక్షత్రాలతో పోటీ పడుతున్నట్లు చుక్కలు పెట్టి ముగ్గుతో ఆ చుక్కల్ని కలప-డానికి వ్యర్థ ప్రయత్నం చేస్తున్నారు పార్వతమ్మ-గారు ఒణుకుతున్న చేతి వేళ్లు ఆమెకు సహకరించనంటున్నాయి

ఈ శ్లోకానికర్థం తెలుసా పార్వతీ?"

ముగ్గువేసే ప్రయత్నాన్ని ఆపేసి చేతికంటిన సున్నాన్ని చీరకొంగుకు తుడుచుకొంటూ... భర్త పక్కనే అరుగుపైన చతికిల బడ్డారు పార్వతమ్మ-గారు

ఎందుకండీ ఆ గుడ్డి వెలుగులో ఆ పుస్తకాన్ని చదవడానికలా వ్యర్థ ప్రయత్నం చేస్తారు?... పుస్తకంలోని శ్లోకాలన్నీ మీకు కంఠస్థమేకదా! హాయిగా కళ్లు మూసుకుని మనస్సులో ధ్యానించుకో కూడదూ?' ఒణుకుతున్నగొంతుతో అన్నారు పార్వతమ్మగారు

ఆయన పెదవుల మీద శుష్కహాసం మెరిసింది.

శ్లోకానికర్థం తెలుసా అని అడుగుతే ఏమోమో చెప్తున్నావు పార్వతీ సరే చెప్తా విను "సుఖము, దుఃఖము, భయము వీటన్నింటిని సమానంగా స్వీక-రించిన వాడే స్థితప్రజ్ఞుడు" అని అర్థం'

మనసులో ఏ దుఃఖాలు లేనట్లు ఎందుకండీ ఆ శుష్క వేదాంతపు కబుర్లు? ఇంత ఆప్యాయంగా ఆ వ్యాసపీఠం మీద ఆ భగవద్గీత పెట్టి చదువు-కొంటున్నారు కదా? రేపు వాటికి ఆ వ్యాస పీఠమూ ఉండదు ఆ భగవద్గీతా ఉండదు అసలీ ఇంట్లోనే మనం ఉండమనీ తెలిసీ అంత నిబ్బరంగా ఎలా ఉండగల్గుతున్నారండీ? దుఃఖంతో గొంతు పూడుకు పోతుండగా మరి మాట్లాడ లేనట్లు-చటుక్కున అరుగుమించి లేచి గబగబా ఇంట్లోకి నడిచారు పార్వతమ్మగారు

దీర్ఘంగా నిట్టూర్చారు రఘురామయ్యగారు

నిజమే భార్య చెప్పినట్లు ఆ భగవద్గీతలోని ప్రతిశ్లోకం తనకి కంఠస్థమే అయినా తెల్లవారు జామునే ఆ వ్యాస పీఠం మీద ఆ పుస్తకాన్నుంచి చదవడంలోనే తనకదే తృప్తి అదో ప్రశాంతత

గుడ్డి దీపపు వెలుగులో అక్షరాలు కనబడక పోయినా... అలవాటుగా తన నోట్లోంచి శ్లోకాలొచ్చే-స్తున్నా... ఆ పుస్తకంలోకే చూసి చదువుతున్న పవిత్రమైన భావన!

భారంగా లేచి ఇంట్లో నడిచారు

వ్యాసపీఠాన్ని మడిచేసి భగవద్గీతతో బాటు గూట్లో పెట్టేయ బోతుంటే చెయ్యి సన్నగా వణికింది. హృదయం భారంగా అయింది

గంధంతో చేసిన ఆ వ్యాస పీఠాన్నుంచి సుగంధపు పరిమళాలు అలలు అలలుగా తేలివస్తున్నాయి ఎన్నాళ్లుగానో ఈ పరిమళాలు తనకు హాయినిస్తు-న్నాయి ఆత్మబలాన్నిస్తున్నాయి కాని రేప-ట్నుంచి ?

వ్యాసపీఠాన్ని గూట్లో పెట్టేయకుండానే గుండెల కదుముకొని పక్కనే ఉన్న కుర్చీలో చతికిలబడ్డారు

గంధపు పరిమళాల్లోంచి ఏవేవో స్మృతులు తెరలు తెరలుగా మనస్సులో కదులుతున్నాయి

* * *

పరీక్ష హాలు నిశ్శబ్దంగా ఉంది

అందుక్కారణం ఆ రోజు హాలుకు రఘు-రామయ్యగారు వాచరుగా రావడమే? కాపీలు తెచ్చు-కొన్న విద్యార్థుల మొహాలు నిరాశతో వెల వెలా



బోతుంటే కష్టపడి చదివి వచ్చిన విద్యార్థుల మొహాలు ఉత్సాహంతో కళకళ్లాడుతున్నాయి

అక్రమంగా ప్రవర్తించే విద్యార్థుల పాలిట సింహస్వప్నం ఆయన

అందుకే కొందరి మొహంలో ఆ భయం కొందరి మొహంలో ఆ ఆనందం? కాని ఏ భయమూ, ఏ ఆనందమూ వ్యక్తంకాని మొహంతో కూర్చొన్న విద్యార్థి ఒక్కడే? అతనే శేషగిరి ఆ ఊరి ప్రెసిడెంటు కొడుకు అరగంట గడిచింది కుడి చేత్తో ఎడం బుజం మీద గోక్కుంటున్నట్లు నటించి అతి తెలివిగా చొక్కా చేతి మడతల్లోంచి ఒక స్లిప్పులాగి ఆన్సరు షీటుకింద దాచేశాడు శేషగిరి

అది రఘు రామయ్యగారి కంట పడనే పడింది

గబ గబా నడిచి శేషగిరి టేబుల్ దగ్గరికొచ్చారు

"ఆన్సర్ షీట్ కింద ఏమిటి దాచావ్?" గద్దిస్తున్నట్లు అడిగారు

"ఏమీ లేదు సార్!" తలెగరేస్తూ అన్నాడు

"ఏమీ లేదూ? నన్నే మోసం చేద్దామని చూస్తావా! ఫస్ట్ స్టాండప్! నన్ను చెక్ చేయని "

రఘురామయ్యగారు ఆన్సర్‌షీటు తీసి చూశారు. దానికింద దొరికింది స్లిప్పు ఆ తర్వాత చొక్కా మడతలు, ఫాంట్ మడతల్లో చెక్ చేయించారు మరిన్ని స్లిప్పులు దొరికాయి

హాల్లో విద్యార్థులందరూ కళ్లప్పగించి చూస్తున్నారు వాళ్లందరికీ మాస్టారు సంగతి తెలుసు ! అలాగే రౌడీగా పేరుపడ్డ శేషగిరి సంగతీ తెలుసు . ఆ చుట్టు ప్రక్కల పది ఊళ్లకీ ధనవంతుడని పేరు తెచ్చుకుని మంత్రులని సైతం కొనగలిగేటంత పలుకుబడున్న శేషగిరి తండ్రి వీర్రాజు గురించి కూడా తెలుసు

"మాష్టారూ! మర్యాదగా ఆ స్లిప్పులిచ్చేయండి. ఇలా స్లిప్పులు తెచ్చుకోడం నాకు కొత్తకాదు మహా మహా వాళ్లే నన్ను పటుత్తకాదు మహా వాళ్లే నన్ను పట్టుకోలేక ఒదిలేశారు" నిప్పులు కక్కుతున్నట్లు చూస్తూ అన్నాడు శేషగిరి

"నాయనా శేషగిరి కాపీకొట్టడం నీకు కొత్త కాక పోయినా నా కళ్ల ముందర ఓ విద్యార్థి కాపీ కొట్టడం నాకు కొత్తే! అది పాతబడనీయకుండా చూసుకోవడం నా విధి!, శాంతంగా నైనా ఖచ్చితంగా అన్నారు మాష్టారు

"ఫలితాలకు మీరు విచారించ వలసి ఉంటుంది" తలెగరేస్తూ అన్నాడు శేషగిరి

"నాయనా ఫలితాల గురించి నా డ్యూటీని నేను నిర్లక్ష్యం చేయను కమాన్! బయటకు పద!" కఠినంగా అన్నారాయన అప్పటికప్పుడు ఆన్సర్‌షీట్ మీద రిమార్కు రాసి సంతకం పెట్టేసి పై అధికారికి రిపోర్ట్ చేశారు

ఫలితం శేషగిరికి పరీక్షల నించి ఒక సంవత్సరం డిబార్? రఘురామయ్యగారికి కాకులు దూరని కారడివి. చీమలు దూరని చిట్టడివి లాంటి అడివి ప్రాంతానికి బదిలీ!

మాస్టారు ట్రాన్స్ఫరయి వెళ్లిపోతున్నప్పుడు ఇచ్చిన పార్టీకి పాఠశాలపాఠశాలంతా హాజరయింది ! ఒక్క శేషగిరి తప్ప!

అందరి ఉపాధ్యాయుల హృదయాలూ భారంగా మూలిగాయి

అందరి విద్యార్థుల హృదయాలూ దుఃఖంతో మూగబోయాయి

మైకు ముందుకొచ్చి ఒక్కొక్క విద్యార్థీ కన్నీటితో తన ఆవేదనని విన్నవించు కొంటుంటే ఆ చిన్నారి హృదయాల్లోని తనపట్ల ఆరాధనకి ఆయన కళ్లు చెమ్మగిల్లాయి

ఆఖరుగా విద్యార్థులందరూ తమ భక్తిని ప్రకటించుకొనే చిన్నారి కానుక అంటూ గంధపు చెక్కతో చెక్కిన వ్యాసపీఠాన్నీ భగవద్గీత తన చేతుల్లో పెట్టారు ఆప్యాయంగా ఆ బహుమతి నందుకొన్నారు అప్పట్నించి ఎన్ని ఊర్లు తిరిగినా ఎన్ని పాఠశాలలు మారినా తనతోబాటే తిరిగాయా భగవద్గీతా, వ్యాసపీఠమూనూ! ప్రతి ఊర్లోనూ ఓ ప్రెసిడెంటో, మునసబో, కర్ణమో ఉండక తప్పదు వాళ్ల పలుకుబడికీ, ధనానికీ తన వ్యక్తిత్వాన్ని అమ్ముకోలేని దృఢ చిత్తం ఆయనది

ఫలితం? దొర్లుకొంటూ పోయే బంతిలాగయింది ఆయన జీవితం దొర్లిదొర్లి బంతి ఆగిపోయినట్లు ఊర్లు తిరిగి తిరిగి ఆర్థికంగానూ శారీరకంగానూ ఎంతో చితికి పోయారు ఉన్న ఒక్క కొడుకునీ బీకాం దాక చదివించారు ఆ తర్వాత సి యె చదువుతానంటే ఉన్న కాస్తంత పొలమూ అమ్మేసి చదివించారు అంతేకాక ఆ చిన్న ఇంటినీ, ఉన్న కాసిని నగలనూ తాకట్టు పెట్టి ఎన్నో అప్పులు ఆ అప్పులే కాక ప్రామిసరీ నోట్ల మీద ఎన్నో చిన్నచిన్న అప్పులు! ఎంత చితికి పోయినా మా కొడుకు సరస్వతీదేవి చేతుల్లో ఓడిపోలేదన్న గర్వం వాళ్లిద్దరిదీ! వాడిని చూసుకొనే ఎంతో ఆశతో బతుకీడ్చుకొస్తున్నారు


కాని కాని

ఆయన కుర్చీలోంచి భారంగా లేచి గుండెలకు హత్తుకొని ఉన్న వ్యాస పీఠానీ భగవద్గీతనీ గూట్లో ఉంచేయబోయారు రెండు వెచ్చటి కన్నీటి బొట్లు గంధపు చెక్క మీద పడి ఇంకిపోయాయి

గూట్లో మూలకి కనిపించింది అప్పటికి ఎన్నోసార్లు చదివినదే అయినా మళ్లా చేతిలోకి తీసుకొన్నారు ఆ ఉత్తరాన్ని

"మహారాజశ్రీ నాన్నగారికి,

అనేక నమస్కారములు మీరు వ్రాసిన ఉత్తరం అందింది రిటైర్ అయ్యాక ఉన్న ఆ కాసింత పొలమూ, ఇల్లూ అయినకాడికి అమ్మేసి నా దగ్గరికి వచ్చేయమంటే 'పుట్టి పెరిగిన పల్లె సిటీ లైఫు పడదు ' అంటూ ఏవేవో సెంటిమెంట్లు పెట్టుకొన్నారు చూశారా ఇప్పుడేమయిందో? ఫలానా రోజులోపున అప్పులన్నీ తీర్చేయకపోతే ఇంట్లోని వస్తువులన్నీ వేలం వేస్తారని వ్రాశారు నాన్నా! ఏ ప్రావిడెంటు ఫండు లోనో తీసుకొని ఆ పదివేల రూపాయలూ నేను పంపించగలను కాని దానివల్ల ఏమిటి లాభం? ఎప్పుడో తాతలకాలం నాటి ఆ చెక్క కుర్చీలూ, మంచాలూ, బీరువాలూ ఇప్పుడు ఏం చేసుకొంటాం? పోనీ అమ్మేద్దామన్నా కనీసం చెక్క ఖరీదు కూడా రాదు! అంతకంటే ఆ వేలంలో తీర్చగల్గినన్ని అప్పులు తీర్చేసి, ఐ పి పెట్టి నా దగ్గరికొచ్చేస్తే అందరం ఇక్కడే హాయిగా ఉండొచ్చు మనకి తెలిసిన వాళ్లెవరూ ఇక్కడ లేరు కాబట్టి అవమానం అయిపోతుందని బాధపడిపోనక్కర్లేదు మీ కోడలు కూడా అలాగే చెప్పమంది అందువలన మీరు అర్జంటుగా పంపమన్న డబ్బు పంపలేకపోతున్నందుకు క్షమించండి " మీ రఘు



ఆయన పెదవుల మీద చేదు చిరునవ్వు మొలిచింది ఆర్థిక శాస్త్రం చదివించినందుకు పక్కా లాభ నష్టాల బాణీలో కాక వాడు మరోలా ఎలా ఆలోచించగలడు!

ఆ మంచాలూ కుర్చీలూ బీరువాలూ వీటన్నిటిలో ఉన్నది కేవలం కొయ్య ముక్కలే కాదనీ తరతరాల ఆప్యాయతా, అనురాగం ఆత్మీయతా అవన్నీ ఈ ఇంట్లోని ప్రతి వస్తువులోనూ పెనవేసుకొని ఉన్నాయని వాడికెలా తెలుస్తుంది?

భారంగా నిట్టూర్చారు!

ఇందాక పార్వతికి అన్నీ చెప్పి తను చేస్తున్నదేమిటి? ప్రాణం లేని వస్తువులు పోతున్నాయని దుఃఖిస్తున్నాడు! కడుపు చించుకొని రక్తం పంచుకొని పుట్టిన కొడుకే పరాయి వాడయిపోయినప్పుడు జీవం లేని వస్తువులు గురించి తను బాధపడడమేమిటి? ఒద్దొద్దు తను దుఃఖపడితే పార్వతి మరింత బెంబేలు పడిపోతుంది

సూర్యుడు కరకరా పైకొచ్చేశాడు ఆ తర్వాత నడినెత్తికెక్కి నిప్పులు కురిపించాడు అలిసిపోయి ఎర్రబడిన మొహంతో పడమట కుంగిపోబోతున్న వేళ ఆ ఇంట్లోకి అడుగు పెట్టారు వేలం మనుష్యులు ఓ ఇద్దరు ఇంట్లోని సామాన్లన్నీ వీధిలోకి చేరేస్తుంటే మరో ఇద్దరు ఓ లిస్టులా కాగితం మీద రాసుకొంటున్నారు

ఊళ్లోంచి ఒక్కొక్కరూ వచ్చి వీధరుగు కిందికి చేరుతున్నారు తమతోటి ఉపాధ్యాయులూ వ్యాపారస్థులూ వ్యవసాయదారులూ ఎందరో!

కొందరి మొహంలో సానుభూతి కొందరి మొహంలో వెటకారం కొందరి మొహంలో ఆనందం కొందరి మొహంలో ఆవేదన వస్తువులన్నీ వీదిలోకి తరలిస్తుంటే అవన్నీ ఎవరివో వస్తువులయినట్లు నిర్లిప్తంగా చూస్తూ కూర్చొన్నారు మాస్టారు

పార్వతమ్మగారు మాత్రం ఎర్రబడిన కళ్లని మాటిమాటికీ ఒత్తుకోడం మానలేదు

రాఘురామయ్యగారి కళ్ళు వీధరుగు కింద కూర్చొన్న వారందరినీ పరికించి చూశాయి

తెలిసినవాళ్ళూ తెలియనివాళ్ళూ ఎందరో!

అలా తిరిగి తిరిగి ఆయన కళ్ళు ఒకచోట టక్కున ఆగిపోయాయి అతను శేషగిరి!

మళ్లా రమారమి పదేళ్ల తర్వాత చూస్తున్నాడు! ఖరీదైన బట్టల్తో 'చేతికి నాలుగు ఉంగరాల్తో మెరిసిపోతున్నాడు శేషగిరి ప్రక్కనే అతని స్నేహితుడు సీతాపతి దూరంగా శేషగిరి తండ్రి

ఎస్సెల్సీ పరీక్షలోంచి డిబారయ్యాక చదువు మానేసి వ్యవసాయంలోకి దిగిపోయాడనీ ఏవేవో ఆధునిక పద్ధతులూ అవీ ఉపయోగించి బాగా డబ్బు సంపాదించాడనీ విన్నారు

శేషగిరీ అతని స్నేహితుడూ ఏదో చిన్నగా చెప్పుకొంటూ నవ్వుకొంటున్నారు

ఏం చెప్పుకొని నవ్వుకొంటున్నారు? బహుశః ఇప్పటి తన హీన స్థితి గురించి అయి ఉంటుంది

ఎందుకో తలెత్తిన శేషగిరి మాస్టారిని చూడగానే గబుక్కున కళ్ళు దించేసుకొన్నాడు. ఆప్యాయతా, అవమానం కలిసిన ఏదో భావం ఆయన మనస్సుని కలుక్కుమనిపించింది

"అయ్యలారా! అమ్మలారా! నిశ్శబ్దంగా ఉండండి! వేలం మొదలవబోతోంది" వేలం పాడేవాడి ప్రకటనతో అంతా నిశ్శబ్దమైపోయింది

"అయ్యా ఇప్పుడీ చెక్క కూర్చీతో పాట మొదలెడతాను ప్రభుత్వం వారి పాట,

'ఒక్క నిమిషం నా మాట వినండి ముందు చిన్న చిన్న వస్తువులతో మొదలెడితే బాగుంటుందేమో! అదుగో వ్యాస పీఠం ఉంది కదా దానితో మొదలెట్టండి బాగుంటుంది" శేషగిరి కంఠం ఖంగుమంది దెబ్బ తిన్నట్లు తలెత్తి శేషగిరివైపు చూశారు మాస్టారు అవును మరి! పగ తీర్చుకోడం మానవ లక్షణం! అలా తీర్చుకోకపోతేనే ఆశ్చర్యపోవాలి!

శేషగిరి తండ్రి వీరాజు మీసం మెలేస్తూ కొంటెగా రఘురామయ్యగారి వైపు చూస్తూ నవ్వి కొడుకువైపు మెచ్చికోలుగా చూశాడు

సరే అయితే వ్యాస పీఠంతో నే మొదలెడతాను ప్రభుత్వం వారి పాట పది రూపాయలు

పది రూపాయలు! లక్షల విలువ చేసే అభిమానం ఆప్యాయతల ఖరీదు పది రూపాయలు!

వంద రూపాయలు అన్నాడు శేషగిరి స్నేహితుడి వైపు చూసి నవ్వుతూ కొడుకువైపు కోపంగా చూడబోయి అవున్లే మన హోదాకి తగ్గట్లుగా పాడాలి కదా! అన్నట్లు తల తిప్పేశాడు వీర్రాజు

ఐదువందల రూపాయలు అన్నాడు శేషగిరి స్నేహితుడు సీతాపతి తను విన్నది తప్పేమోనన్నట్లు రఘురామయ్యగారూ వీర్రాజూ కూడా ఒక్కసారే అతని వైపు చూశారు

వెయ్యి రూపాయలు! శేషగిరి తాపీగా అన్నాడు

వీర్రాజు కళ్ళు కోపంతో ఎర్రబడ్డాయి కొడుకువైపు నిప్పులు కక్కుతూ చూశాడు

అయిదువేలు సీతాపతి అందుకొన్నాడు

పది వేలు శేషగిరి గొంతు ఖంగుమంది

కోపంతో చరాలున లేచి ఏదో అనబోయాడు వీర్రాజు

నువ్వు కూర్చో నాన్నా విసురుగా అన్నాడు శేషగిరి

వేలానికి హాజరయిన వాళ్లందరి కళ్ళూ ఆశ్చర్యంతో వెడల్పయ్యాయి

ఒకటవ పాట పదివేలు రెండవ పాట పదివేలు మూడవపాట పదివేలు

కలలోలా చూస్తూ ఉండిపోయారు రఘు రామయ్యగారు

అయోమయంలో పడిపోయాడు వేలం పాం మనిషి!

ఇంత చిన్న వస్తువుకి పదివేలు పలకడమా? త


దీపావళి శుభాకాంక్షలు

ఫోన్: 45229

శ్రీ వెంకట రెడ్డి

స్వచ్ఛమైన నేతి మిఠాయిలు

కోఠీ మరియు సిటీ బస్ స్టేషన్, హైదరాబాదు.

జీవితంలోనే చూడలేదింతవరకూ!

మొదటి వస్తువు పాటకే అప్పంతా తీరిపోయింది! రూలు ప్రకారం మిగతా వస్తువులు వేలం వేయ-వలసిన పనిలేదు!

సూది వేస్తే వినిపించేంత నిశ్శబ్దం అలుము-కొంది

వీర్రాజు గబుక్కున లేచి పెద్ద పెద్ద అంగలు వేసు-ొంటూ వెళ్ళిపోయాడు "అయ్యల్లారో ఈ ఒక్క-ాటతో నే రఘురామయ్యగారి అప్పంతా తీరిపోయి-ందున ఇంతటితో ఈ వేలం ఆపేయడమయింది ప్పులున్న వారు తమ తమ ప్రో నోట్లతో ప్రభుత్వ ార్యాలయానికొస్తే తమ తమ సొమ్ము ఇచ్చేయ-డుతుంది "

వేలం పాడే వాడి గొంతు ఖంగుమంది

అందరూ గోలగోలగా లేచి ఒకరితో ఒకరు ఏదో ంతగా చెప్పుకొంటూ తమ తమ ఇళ్లవైపు నడవ-ాగారు

శేషగిరి లేచి వేలం పాటగాడి వైపు నడిచి బ్యాగు-ంచి సరికొత్త నోట్ల కట్ట తీసి అతనికందించి తని చేతులోంచి వ్యాస పీఠాన్ని అందుకొన్నాడు షగిరి పెదవుల మీద కనీ కనిపించని ఓ చిర్నవ్వు! ందుకో?

"చూడు నువ్వు ఎన్నో ఏళ్ళు చెమటోడ్చి సంపా-ంచిన అభిమానాన్ని నేను ఒక్క నిమిషంలో కొనే-ననా?"

"అనాడు పరీక్ష హాల్లోంచి నన్ను డిబార్ చేసి వమానం చేశావ్! ఇప్పుడు దానికి ప్రతీకారం ఎలా ర్చుకొన్నానో చూడు!" అనా?

"నువ్వు నన్ను డిబార్ చేయించినంత మాత్రాన కేం పోయింది? హాయిగా నాలుగు చేతులా ంపాదిస్తున్నాను కానీ అనుభవించింది నువ్వే! నా? సందేహంతో సతమతమైపోతున్నారు రఘు-మయ్యగారు


"మాస్టారూ!" నెమ్మదిగా మృదువుగా వినిపించిన లుపు విని ఉలిక్కిపడ్డారు

ఎదురుగా శేషగిరి! రెండు చేతుల్తో వ్యాస పీఠాన్ని ో అపురూపమైన వస్తువుని పట్టుకొన్నట్టు ట్టుకొని

"మాస్టారూ! అనాడు విద్యార్థులంతా కలిసి భక్తిగా క్షో కానుక సమర్పిస్తున్నప్పుడు వాళ్లలో నేను ను అందుకే ఈనాడు నేను నా చేతుల్తో ఇచ్చే ఈ న్న కానుక స్వీకరించండి మాస్టారూ!"

మాటలు రానట్టు చేతులు ముందుకైనా చకుండా అచేతనంగా చూస్తూ ఉండిపోయారు ాస్టారు

'అలా ఆశ్చర్యంగా చూస్తారేమిటి మాస్టారూ! మీ దురుగా నిల్చొన్నది ఒకప్పటి ఆ పొగరుమోతు గిరేనా! అనా? ఏడాది క్రిందటి వరకూ ఒకప్పటి ఆ గిరినే మాస్టారూ కానీ ఏడాది క్రితం నా




"గురుస్సాక్షాత్......"

చిన్నారి పాపను మృత్యువు పొట్టన పెట్టుకొన్నాక నాలోని అప్పటి శేషగిరి చచ్చిపోయాడు మాస్టారూ'

ఉలిక్కిపడ్డారు మాస్టారు

"ఏమిటీ నీ కూతురు పోయిందా! అమధ్యనెప్పుడో నీకు పెళ్ళయిందనీ, ఏడాది తిరక్కుండానే చక్కటి కూతురు పుట్టిందని ఎవరో చెప్పగా విన్నాను అంతలోనే ఇలా అర్థోక్తిలో ఆపేశారు

"అవును మాస్టారూ నా కూతురు ఎలా పోయిందో తెలుసా ఓ చేతకాని డాక్టరు చేసిన తెలిసీ తెలియని వైద్యం వలన ఆ డాక్టరెవరో తెలుసా మాస్టారూ ఇందాక వేలంపాట పాడిన సీతాపతే "

'ఏమిటీ సీతాపతి ఎం బీ బి ఎస్ చదివాడా? ఆశ్చర్యంగా అడిగారు

అవును మాస్టారూ! నేను పరీక్ష రాస్తున్నప్పుడే అదే సమయంలో ఇంకో హాల్లో కూర్చొని హాయిగా కాపీ కొట్టి పాసయిపోయాడు వెంటనే డొనేషన్ కట్టి ఎం.బీ బి ఎస్ లో చేరిపోయాడు అనాడు నేను పట్టుబడకపోతే నేను అదే స్థితిలో ఉండేవాడినని అనుకొంటుంటే నా హృదయం భగ్గుమనేది! మీ మీద కోపం రెట్టింపయేది ఒకసారి డిబారయ్యాక మరి చదవబుద్ధి పుట్టలేదు వ్యవసాయంలోకి దిగిపోయాను సిటీలో సీతాపతి ఆడుతూ, పాడుతూ చదువుతూ అప్పుడప్పుడు సెలవులకి మా ఇంటికి వచ్చేవాడు మూడేళ్ల క్రితం నాకు పెళ్లయింది ఏడాది తిరిగేసరికల్లా చిన్నారి పాప వచ్చేసింది ఎంత ముద్దుగా ఉండేదో! ఒకసారి ఏదో పని మీద నేను ఊరికెళ్లాను పాపకి బాగా జబ్బు చేసింది నా స్నేహితుడు కదా బాగా వైద్యం చేస్తాడన్న నమ్మకంతో సిటీలో ఏదో గవర్నమెంట్ ఆస్పత్రిలో పని చేస్తున్న సీతాపతికి కబురు పెట్టింది నా భార్య బహుశః నేనే ఊళ్లో ఉంటే ఆ పని చేసేవాడిని కాదేమో తెలిసీ తెలియని పరిజ్ఞానంతో ముందుగా పరీక్షించకుండానే ఎక్కువ డోసులో పెన్సిలిన్ ఇంజక్షనిచ్చేశాడు! ఫలితం! నా కూతురు నాకు కాకుండా పోయింది! అప్పుడు తెలిసింది మాస్టారూ! నిర్లక్ష్యానికీ, అజ్ఞానా-నికీ ఫలితం ఎలా ఉంటుందో! కాపి కొట్టి పాసయి-పోయి నిర్లక్ష్యంగా చదివేసి తెలిసీ తెలియని జ్ఞానం సంపాదించేసుకొన్న సీతాపతిలాంటి వారివల్ల ఎంతమంది అటువంటి పాపలు బలవుతున్నారో! ఎన్ని బిల్డింగులు కూలిపోతున్నాయో ఎన్ని రైళ్ళు తిరగబడుతున్నాయో మాస్టారూ! సీతాపతి మీద మొదట ఉవ్వెత్తున కోపమొచ్చింది కాని తర్వాత ఆలోచించుకొంటే అనిపించింది అనాడు కాపీ కొట్టి పాసయి ఉంటే నేనూ సీతాపతిలాగే చేసి ఉండే-వాడినేమోనని! అందుకే మాస్టారూ కొన్నాళ్ల క్రితం మా నాన్న ఇలా మీ అప్పుల గురించి, వేలం గురించీ, ఉత్తరం రాయగానే నిశ్చయించుకొన్నాను నన్ను హంతకుడిని చెయ్యకుండానే కాపాడిన మీకో చిన్న కానుక సమర్పించుకోవాలని!

తీసుకోండి మాస్టారూ ఒద్దనకండి "

శేషగిరి తన చేతిలో వ్యాస పీఠాన్ని కళ్లకద్దుకొని మాస్టారి చేతిలో ఉంచి, వంగి ఆయన కాళ్లకి నమస్కరించాడు ఆ క్షణం ఆయనకి తన బీదరికం కాని బీదరికాన్ని చూసి వెక్కిరించిన సంఘంగాని . తన స్వార్థం తాను చూసుకొన్న కొడుకు కాని గుర్తు రాలేదు!

రెండు కన్నీటి బొట్లు ఆశీర్వదిస్తున్నట్టు శేషగిరి తలమీద పడ్డాయి మరో రెండు కన్నీటి బొట్లు గంధపు చెక్క మీద పడి ఇంకిపోగా . తడిసిన ఆ గంధపు చెక్క మరింత ఎక్కువగా పరిమళాల్ని వెదజల్లింది! □